శ్రీకృష్ణ కమిటీ కోసం కేంద్రం ఎంత ఖర్చు చేసింది ?



1. **కింది వాక్యాలను పరిశీలించండి.**
   1. 2010, ఫిబ్రవరి 12న యువ తెలంగాణ సారథ్యంలో నిజాం కాలేజీలో తెలంగాణ జాతర పేరుతో తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన కళారూపాలు, చిత్రకళలతో కూడిన ప్రదర్శన జరిగింది.
   2. 2010, ఫిబ్రవరి 17న తెలంగాణ కోసం బలిదానాలు జరుగుతున్నందున తన జన్మదినాన్ని సంఘసేవా రోజుగా నిర్వహించ మని కేసీఆర్ కార్యకర్తలకు సూచించారు

   పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
   ఎ) 1 సరైనది బి) 2 సరైనది
   సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

   జవాబు : సి

   వివరణ – 2010, ఫిబ్రవరి 12న శ్రీకృష్ణ కమిటీ నియమ, నిబంధనలను తమ పని విధానాలను ప్రకటించింది. యువతెలంగాణ సారథ్యంలో నిజాం కాలేజీలో తెలంగాణ జాతర పేరుతో తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన కళారూపాలు, చిత్రకళలతో కూడిన ప్రదర్శన జరిగింది
   - 2010, ఫిబ్రవరి 13న తెలంగాణ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం పక్కన పెట్టినందుకు నిరసనగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రాజీనామా చేయాలని టీఆర్ఎస్ పొలిట్ బ్యూరో నిర్ణయించడం జరిగింది. టీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు రాజీనామా నిర్ణయించిన తర్వాత బేగంపేట లోని గ్రీన్ పార్క్ హోటల్లో రాజకీయ ఐకాస భాగస్వామ్య పార్టీల నేతలతో చర్చించిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రాజీనామా చేయాలని నిర్ణయించారు.
   - 2010, ఫిబవరి 14న టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రాజీనామా లేఖలను స్పీకర్‌కు సమర్పించారు. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులపై మీడియా ప్రతినిధులపై పోలీసులు లాఠీచార్జ్, దీనిపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఉస్మానియా క్యాంపస్‌ను వెంటనే ఖాళీ చేయాలని పోలీసులను ఆదేశించింది.
   - 2010, ఫిబ్రవరి 15న గతంలో రాజీనామా చేసిన వేములవాడ శాసనసభ్యుడు చెన్నమనేని రమేశ్ (టీడీపీ)తో సహా బీజేపీ, టీఆర్ఎస్ ఎమ్మెల్యేల రాజీనామాలను శాసనసభ స్పీకర్ కిరణ్‌కుమార్ రెడ్డి ఆమోదించాడు
   - 2010, ఫిబ్రవరి 17న తెలంగాణ కోసం బలిదానాలు జరుగుతున్నందున తన జన్మదినాన్ని సంఘసేవా దినంగా జరుపమని కేసీఆర్ కార్యకర్తలకు సూచించారు

2. **కింది వాక్యాలను పరిశీలించండి.**
   1. కేంద్ర ప్రభుత్వం 2009 డిసెంబర్ 24న తెలంగాణ విషయంలో తిరిగి ప్రకటన చేశారు
   2. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ– ఆంధ్ర విషయాలను అధ్యయనం చేయడానికి 2010 ఫిబ్రవరి 3న జస్టిస్ బీఎస్ కృష్ణ ఆధ్వర్యంలో కమిటీ నియమించింది

   పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
   ఎ) 1 సరైనది బి) 2 సరైనది
   సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

   జవాబు : బి

   వివరణ – 2009, డిసెంబర్ 9న తెలంగాణపై చిదంబరం ప్రకటన చేయడంతో ఆంధ్ర ప్రాంతం అంతటా సమైక్య ఆంధ్ర కృత్రిమ ఉద్యమం ప్రారంభమైంది. ఆంధ్ర ప్రాంతంలోని అన్ని పార్టీల నాయకులు ఏకతాటిపైకి చేరుకొని ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ సంఘటనతో కేంద్ర ప్రభుత్వం 2009, డిసెంబర్ 23న తెలంగాణ విషయంలో తిరిగి ప్రకటన చేసింది. ఈ సంఘటనలతో కేంద్రప్రభుత్వం తెలంగాణ–ఆంధ్ర విషయాలను అధ్యయనం చేయడానికి 2010, ఫిబ్రవరి 3న జస్టిస్ బీఎస్ కృష్ణ ఆధ్వర్యంలో కమిటీ నియమించింది.
   అధ్యక్షుడు – జస్టిస్ బేలూరు నారాయణ స్వామి శ్రీకృష్ణ
   సెక్రటరీ – వినోద్ కుమార్ దుగ్గల్
   సభ్యులు – డా. రణ్‌బీర్ సింగ్ (జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్ ఢిల్లీ), డా. అబుసలే షరీఫ్ (ముఖ్య ఆర్థిక వేత్త), ప్రొ. రవీందర్ కౌర్ (ఢిల్లీ ఐఐటీ ప్రొఫెసర్ హ్యూమానిటీస్, సోషల్ స్టడీస్)
   - శ్రీకృష్ణ కమిటీ తెలంగాణ, ఆంధ్ర, రాయలసీమ అంతటా పర్యటించి తన నివేదికను 2010, డిసెంబర్ 30న కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. శ్రీకృష్ణ కమిటీ కోసం భారత ప్రభుత్వం రూ.20 కోట్లు ఖర్చు చేసింది. శ్రీకృష్ణ కమిటీ నివేదికలో 505 పేజీలతో కూడిన 9 అధ్యాయాలు ఉన్నాయి.

3. **8వ అధ్యయాన్ని రహస్యంగా ఉంచాలని ప్రతి పేజీపై రహస్యమని రాసి కేంద్ర హోంశాఖకు సమర్పించింది. 8వ అధ్యాయాన్ని ప్రజలకు తెలియజేయడానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఎవరు కేసు వేయడం జరిగింది?**
   ఎ) ఎం నారాయణ రెడ్డి
   బి) హరీశ్ రావు
   సి) కోదండరాం
   డి) నాగం జనార్దన్‌రెడ్డి **జవాబు : ఎ**

   వివరణ – శ్రీకృష్ణ కమిటీ తన నివేదికను 9 అధ్యాయాలుగా 2010, డిసెంబర్ 30న కేంద్రప్రభుత్వానికి సమర్పించింది. దీంట్లో 8వ అధ్యాయాన్ని రహస్యంగా ఉంచాలని ప్రతి పేజీపై రహస్యం అని రాసి కేంద్ర హోంశాఖకు అందజేసింది. 8వ అధ్యాయాన్ని ప్రజలకు తెలియజేయడానికి నిజామాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు, న్యాయవాది ఎం నారాయణ రెడ్డి హైకోర్టులో కేసు వేశారు.

4. **2013, సెప్టెంబర్ 7న ఆంధ్ర సంఘ నాయకుడైన అశోక్ బాబు హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో సేవ్ ఆంధ్రప్రదేశ్ పేరుతో బహిరంగ సభను ఏర్పాటు చేశాడు. సభ జరుగుతున్న సమయంలో జై తెలంగాణ అనే నినాదాలు చేసిన కానిస్టేబుల్ పేరు?**
   ఎ) శ్రీనివాస్ బి) కాశీరాం
   సి) శివరావు డి) సురేశ్

   జవాబు : ఎ

   వివరణ : 2013, సెప్టెంబర్ 7న ఆంధ్ర ఉద్యోగ సంఘ నాయకుడైన అశోక్ బాబు హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో సేవ్ ఆంధ్రప్రదేశ్ పేరుతో బహిరంగ సభను ఏర్పాటు చేశాడు. సభ జరుగుతున్న సమయంలో శ్రీనివాస్ అనే తెలంగాణ కానిస్టేబుల్, విద్యార్థి నాయకుడైన దూదిమెట్ల బాలరాజ్ యాదవ్ జై తెలంగాణ అని నినాదాలు చేశారు.
   - 2013, అక్టోబర్ 3న కేంద్ర హోంశాఖ రూపొందించిన తెలంగాణ నోటును కేంద్ర క్యాబినెట్ ఆమోదించింది. దీనికి నిరసనగా 2013, అక్టోబర్ 5న హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లోని లోటస్‌పాండ్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ సమైక్య దీక్షను ప్రారంభించాడు. 2013, అక్టోబర్ 10న జగన్ తన నిరాహార దీక్షను విరమించాడు. టీడీపీ అధినేత చంద్రబాబు 2013, అక్టోబర్ 7న ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవనంలో దీక్షకు దిగాడు.

5. **2013, అక్టోబర్ 8న ఏకే ఆంటోనీ చైర్మన్‌గా కేంద్ర మంత్రుల బృందంలో సభ్యులు కానివారు ఎవరు?**
   ఎ) సుశీల్ కుమార్ షిండే
   బి) చిదంబరం
   సి) వీరప్ప మొయిలీ
   డి) మధుయాష్కీ **జవాబు : డి**

   వివరణ : 2013, అక్టోబర్ 8న రక్షణ శాఖ మంత్రి ఏకే ఆంటోని చైర్మన్‌గా కేంద్ర మంత్రుల బృందం ఏర్పాటయింది.
   - చైర్మన్ : ఏకే ఆంటోని
     ఎ) సుశీల్ కుమార్ షిండే – హోంశాఖ మంత్రి
     బి) చిదంబరం – ఆర్థిక శాఖ మంత్రి
     సి) వీరప్ప మొయిలీ – పెట్రోలియం శాఖ మంత్రి
     డి) జైరాం రమేష్ – గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి
     ఇ) గులాంనబీ ఆజాద్ – ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి

6. **కింది వాక్యాలను పరిశీలించండి.**
   1. తెలంగాణ బిల్లు 2014, మార్చి 1న రాష్ట్రపతి సంతకం చేశారు
   2. తెలంగాణ బిల్లు 2014, మార్చి 2న కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. దీంతో తెలంగాణ బిల్లు చట్టబద్ధమైంది

   పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
   ఎ) 1 సరైనది బి) 2 సరైనది
   సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

   జవాబు : సి

   వివరణ – తెలంగాణ బిల్లు ఆమోద క్రమం
   - 2012, డిసెంబర్ 28న కేంద్ర హోంశాఖ మంత్రి సుశీల్ కుమార్ షిండే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు
   - 2013, జూలై 11న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమస్యపై కాంగ్రెస్ కోర్ కమిటీ సమావేశం 2013, జూలై 30న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై ఏకగ్రీవంగా ఒక తీర్మానం
   - 2013, ఆగస్టు 5న ఆర్థిక మంత్రి చిదంబరం తెలంగాణ ప్రక్రియ ప్రారంభమైందని పార్లమెంట్‌లో ప్రకటన. 2013, ఆగస్టు 6న ఆంటోని కమిటీని నియమిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2013, అక్టోబర్ 3న కేంద్ర హోంశాఖ రూపొందించిన తెలంగాణ నోటును కేంద్ర క్యాబినెట్ ఆమోదించింది.
   - 2013 అక్టోబర్ 8న ఏకే ఆంటోని చైర్మన్‌గా గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ (జీఓఎం) ఏర్పాటు
   - 2013 డిసెంబర్ 5న కేంద్ర కేబినెట్ తెలంగాణ ముసాయిదా బిల్లును ఆమోదించింది. 2013, డిసెంబర్ 11న రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ తెలంగాణ ముసాయిదా బిల్లును ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి పంపారు.
   - 2014, ఫిబ్రవరి 18న లోక్‌సభలో తెలంగాణ బిల్లు ఆమోదం పొందింది
   - 2014, ఫిబ్రవరి 20న రాజ్యసభలో తెలంగాణ బిల్లు ఆమోదం పొందింది
   - 2014 మార్చి 1న రాష్ట్రపతి సంతకం చేశారు
   - 2014, మార్చి 2న కేంద్రప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. దీంతో తెలంగాణ బిల్లు చట్టబద్ధమైంది
   - 2014, మార్చి 4న కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినం 2014, జూన్ 2 అని ప్రకటించింది. 2014, జూన్ 2న నూతన తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. భారతదేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ గుర్తింపు పొందింది.

7. **కింది వాక్యాలను పరిశీలించండి.**
   1. మా భూమి నాటకంలో షేక్ బందగీ వీరత్వం గురించి చిత్రీకరించారు
   2. సుంకర సత్యనారాయణ, వాసిరెడ్డి భాస్కరరావు ప్రజా పోరాటాల ఇతివృత్తాలుగా వీరు ప్రజానాట్య మండలి రచయితలుగా గుర్తింపు పొందారు

   పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
   ఎ) 1 సరైనది బి) 2 సరైనది
   సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

   జవాబు : సి

   వివరణ – సుంకర సత్యనారాయణ, వాసిరెడ్డి భాస్కరరావు ప్రజా పోరాటాల ఇతివృత్తాలుగా వీరు ప్రజానాట్య మండలి రచయితలుగా గుర్తింపు పొందారు.
   - వీరు రాసిన నాటకం మా భూమి తెలంగాణ సాయుధ పోరాట నేపథ్యంలో ఎంతో ప్రసిద్ధి చెందింది.
   - ప్రజానాట్య మండలి ద్వారా ఈ నాటిక ప్రదర్శితమయ్యేది.
   - మా భూమి నాటకంలో షేక్ బందగీ వీరత్వం గురించి చిత్రీకరించారు
   - మా భూమి నాటకంలో కథా నాయకుడు – వీరారెడ్డి
   - తెలంగాణలో మా భూమి నాటకం 1000 ప్రదర్శనలు ఇచ్చింది.

8. **కింది వాక్యాలను పరిశీలించండి.**
   1. కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయం తొలి వైస్ చాన్స్‌లర్ – కరుణాకర్ రెడ్డి
   2. తొలి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ – బొందు రామ్మోహన్

   పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
   ఎ) 1 సరైనది బి) 2 సరైనది
   సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

   జవాబు : సి

   వివరణ – బుద్ధవనం ప్రాజెక్టు ప్రత్యేక అధికారి – మల్లేపల్లి లక్ష్మయ్య
   - తొలి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ – బొంతు రామ్మోహన్
   - వినియోగదారుల ఫోరం తొలి అధ్యక్షుడు – జస్టిస్ బీఎన్ రావు
   - కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయ తొలి వైస్ చాన్స్‌లర్ – కరుణాకర్ రెడ్డి

దొమ్మటి తిరుపతి
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్

విద్య, ఉద్యోగ సమాచారం

ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు

గ్రేడ్ -2 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల భర్తీకి వైద్య, ఆరోగ్య సేవల రిక్రూట్‌మెంట్ బోర్డ్ (ఎంహెచ్ఎన్ఆర్‌బీ) నోటిఫికేషన్ విడుదల చేసింది.

- **మొత్తం ఖాళీలు:** 1284
- **పోస్టులు:** గ్రేడ్–2 ల్యాబ్ టెక్నీషియన్
- **శాఖల వారీగా ఖాళీలు:** డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్/డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్–1088, తెలంగాణ వైద్య విధాన పరిషత్‌లో–183, ఎంఎన్‌జే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ అండ్ రీజినల్ క్యాన్సర్ సెంటర్–13 ఖాళీలు ఉన్నాయి.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** అక్టోబర్ 8
- **వెబ్‌సైట్:** https://mhsrb.telangana.gov.in

మహబూబాబాద్ మెడికల్ కాలేజీలో...

మహబూబాబాద్‌లోని గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 105
- **పోస్టులు:** ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, సీనియర్ రెసిడెంట్, ట్యూటర్
- **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **ఇంటర్వ్యూ తేదీ:** సెప్టెంబర్ 17
- **వెబ్‌సైట్:** http://gmcmahabubad.org

సింగరేణిలో...

కొత్తగూడెంలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 10
- **పోస్టులు:** మెడికల్ స్పెషలిస్ట్ కన్సల్టెంట్లు
- **విభాగాలు:** ఈఎన్‌టీ సర్జన్, జనరల్ సర్జన్, ఆర్థో సర్జన్, ఫిజిషియన్, రేడియాలజిస్ట్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** సెప్టెంబర్ 18
- **వెబ్‌సైట్:** http://www.scclmines.com

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్–1: జనరల్ ఎస్సే, పాలిటీ బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

అవిశ్వాస తీర్మానాన్ని స్వీకరించే అధికారం రాజ్యసభకు?

సెప్టెంబర్ 6 తరువాయి..

420. సరిగా జతపరచండి.

జాబితా–1 అధికారులు	జాబితా–2 ప్రమాణాలు
1. భారత రాష్ట్రపతి	ఎ. సమాచార రహస్యం
2. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు	బి. విశ్వాసంగా విధుల నిర్వహణ
3. పార్లమెంట్ సభ్యులు	సి. రాజ్యాంగానికి బద్ధత, విశ్వాసం
4. కేంద్ర మంత్రులు	డి. రాజ్యాంగానికి, చట్టాలకు కట్టుబాటు

1. ఎ–3, బి–4, సి–1, డి–2
2. ఎ–4, బి–3, సి–2, డి–1
3. ఎ–3, బి–4, సి–2, డి–1
4. ఎ–4, బి–3, సి–1, డి–2

421. బ్రిటిష్ పార్లమెంటరీ వ్యవస్థకు భారత పార్లమెంటరీ వ్యవస్థ వేరైనది. దీనిలో భారతదేశం కలిగి ఉన్నది?
1. నిజమైన, నామమాత్ర కార్యనిర్వాహక అధికారులు
2. సమష్టి బాధ్యత పద్ధతి
3. ద్విసభ శాసన వ్యవస్థ
4. న్యాయ సమీక్ష వ్యవస్థ

422. ద్రవ్య బిల్లుకు సంబంధించి అసత్య వాక్యం?
1. ద్రవ్య బిల్లును పార్లమెంట్‌లోని ఏ సభలో అయినా ప్రవేశపెట్టవచ్చు
2. లోక్‌సభ స్పీకర్ అంతిమ అధికారి, ద్రవ్య బిల్లు విషయంలో ద్రవ్య బిల్లునా కాదా నిర్ణయించడంలో
3. లోక్‌సభ ఆమోదించి రాజ్యసభకు పంపించడానికి ద్రవ్యబిల్లును 14 రోజుల వ్యవధిలో తిరిగి పంపించాలి
4. రాష్ట్రపతి, ద్రవ్య బిల్లును పునరాలోచనకు పంపించే వీలు లేదు

423. ఏ మార్గాన భారత పార్లమెంట్ కార్యనిర్వాహక వర్గం పాలనపై నియంత్రణ చేపడుతుంది?
1. పార్లమెంటరీ కమిటీల ద్వారా
2. వివిధ మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీల ద్వారా
3. పాలనాధికారులను కాలానుక్రమంగా నివేదిక పంపించేట్టు చేయడం ద్వారా
4. కార్యనిర్వహణ విభాగాన్ని రిట్‌లు జారీ చేయమని ఒత్తిడి చేయడం ద్వారా

424. రైల్వే జోన్లపై పార్లమెంటరీ సభ్యుల సంప్రదింపుల కమిటీని ఎవరు ఏర్పాటు చేస్తారు?
1. రాష్ట్రపతి
2. రైల్వే యంత్రాలయం
3. పార్లమెంటరీ వ్యవహారాల యంత్రాలయం
4. రవాణా యంత్రాలయం

425. భారత పంచవర్ష ప్రణాళికలను అంతిమంగా సమ్మతించేవారు?
1. బ్రిటిష్ పార్లమెంట్ నామినేట్ చేసినవారు
2. గవర్నర్ జనరల్ నామినేట్ చేసినవారు
3. వివిధ ప్రావిన్సుల నుంచి శాసనసభలకు ఎన్నికైనవారు
4. భారత జాతీయ కాంగ్రెస్, ముస్లింలీగ్‌చే ఎన్నికైనవారు

426. భారత రాజకీయ వ్యవస్థ గురించి సరైన వాక్యం?
1. ప్రణాళిక సంఘం, పార్లమెంట్‌కు జవాబుదారీగా ఉండాలి
2. పార్లమెంట్ ఉభయ సభలు సమావేశంలో లేనప్పుడు మాత్రమే రాష్ట్రపతి ఆర్డినెన్స్ జారీ చేయగలరు
3. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమించడానికి కనీసం 40 సంవత్సరాలు వయస్సు కలిగి ఉండాలి
4. కేంద్ర ఆర్థిక మంత్రి, రాష్ట్రాల ముఖ్యమంత్రులతో జాతీయ అభివృద్ధి మండలి ఏర్పడుతుంది

427. లోక్‌సభ కాలం?
1. ఎటువంటి పరిస్థితుల్లోనైనా పెంచరాదు
2. ఒకసారికి 6 నెలలు పెంచవచ్చు
3. అత్యవసర పరిస్థితిలో ఒకసారికి రెండు సంవత్సరాల కాలం పొడిగించవచ్చు
4. అత్యవసర పరిస్థితి కాలంలో ఒకసారికి మూడు సంవత్సరాల కాలం పొడిగించవచ్చు

428. లోక్‌సభ ఎన్నికలకు పోటీ చేసే అభ్యర్థులు ధరావతు మొత్తం, సాధారణ వర్గ ప్రజలకు, ఎస్సీ/ఎస్టీ వర్గ ప్రజలకు ఎంత?
1. రూ.5,000, రూ.2,500
2. రూ.10,000, రూ.2,500
3. రూ.10,000, రూ.5,000
4. రూ.51,000, రూ.7,500

429. రాష్ట్రాల నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యే సభ్యుల సంఖ్యను పెంచేందుకు సంబంధించి రాజ్యాంగ సవరణ ఏది?
1. 6వ, 22వ 2.13వ, 38వ
3. 7వ, 31వ 4. 11వ, 42వ

430. కింది వ్యాక్యాల్లో సరైనది(వి)?
1. లోక్‌సభలో కాకుండా కేవలం రాజ్యసభలో మాత్రమే నామినేటెడ్ సభ్యులుంటారు
2. రాజ్యసభకు ఇద్దరు ఆంగ్లో–ఇండియన్లను నామినేట్ చేయాలని రాజ్యాంగ నిబంధన ఉంది
3. ఒక నామినేటెడ్ సభ్యున్ని కేంద్ర మంత్రిగా నియమించడానికి ఎటువంటి రాజ్యాంగ పరమైన అడ్డంకి లేదు
4. నామినేటెడ్ సభ్యులకు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసే అధికారం కలదు

431. కింది వాక్యాలను గమనించండి.
ఎ. ప్రజా పద్దుల సంఘం, ప్రభుత్వరంగ సంస్థల సంఘం సభ్యులను రాజ్యసభ నుంచి కూడా తీసుకోగా కాని అంచనాల సంఘానికి సభ్యులు కేవలం లోక్‌సభ వారు ఉంటారు
బి. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పార్లమెంటరీ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ పూర్ణదిశా నిర్దేశంలో పనిచేస్తుంది.
సి. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం నియమించే వివిధ కమిటీల, మండళ్లు, బోర్డుల, కమిషన్‌ల మొదలైన వాటి పార్లమెంట్ సభ్యులను వాటికి నామినేట్ చేస్తుంది
వీటిలో సరైనది?
1. ఎ, బి 2. బి, సి
3. ఎ, సి 4. ఎ, బి, సి

432. కింది వాక్యాలను గమనించండి.
ఎ. పార్లమెంట్ సంయుక్త, రాజ్యసభల సమావేశాన్ని భారత రాజ్యాంగంలోని 108వ ప్రకరణ మంజూరు చేసింది
బి. 1961లో మొదటి లోక్‌సభ, రాజ్యసభ సంయుక్త సమావేశం నిర్వహించారు
సి. భారత పార్లమెంట్ రెండో సంయుక్త సమావేశం, బ్యాంకింగ్
వీటిలో సరైన వాక్యం ఏది?
1. ఎ, బి 2. బి, సి
3. ఎ, సి 4. ఎ, బి, సి

433. వీటిలో ఏ బిల్లును భారత పార్లమెంట్ ప్రతి సభ ప్రత్యేక మెజారిటీతో వేర్వేరుగా ఆమోదించాలి?
1. సాధారణ బిల్లు 2. ద్రవ్య బిల్లు
3. ఆర్థిక బిల్లు
4. రాజ్యాంగ సవరణ బిల్లు

434. కింది వివరణలు పరిశీలించండి.
ఎ. లోక్‌సభ స్పీకర్‌కి సభని నిరవధికంగా వాయిదా వేసే అధికారం ఉంది. దీర్ఘకాలిక వాయిదా తర్వాత రాష్ట్రపతి మాత్రమే మళ్లీ సభను సమావేశపరచగలడు
బి. లాంఛనంగా రాష్ట్రపతి రద్దు ఆదేశాన్ని జారీ చేయకపోయినప్పటికీ, కాలపరిమితికి ముందే రద్దయితే తప్ప లేదా కాల పరిమితిని పొడిగిస్తే తప్ప లోక్‌సభ అయిదు సంవత్సరాల కాలవ్యవధి ముగిసిందంతో తనంతట తాను రద్దవుతుంది
సి. సభ రద్దయిన తర్వాత కూడా వెనువెంటనే ఏర్పడిన సభ మొదటి సమావేశం వరకు లోక్‌సభ స్పీకర్ పదవిలో కొనసాగుతాడు
పై వివరణలో సరైనవి?
1. ఎ, బి 2. బి, సి
3. ఎ, సి 4. ఎ, బి, సి

435. కింది వివరణల్లో సరికానిది?
1. ఒక అవిశ్వాస తీర్మానాన్ని లోక్‌సభలో ప్రవేశపెట్టినప్పుడు దాని కారణాలను ప్రకటించాలి
2. లోక్‌సభలో అవిశ్వాస తీర్మాన విషయంలో దాన్ని ప్రవేశపెట్టడానికి ఎటువంటి షరతులతో కూడిన నిబంధనలు లేవు
3. అనుమతి వచ్చిన పది రోజుల్లో లోక్‌సభలో ప్రవేశార్హత పొందిన అవిశ్వాస తీర్మానం చర్చింపబడాలి
4. అవిశ్వాస తీర్మానాన్ని స్వీకరించే అధికారం రాజ్యసభకు లేదు

436. భారత పార్లమెంట్‌ని దృష్టిలో ఉంచుకుంటే కింది వాటిలో సరికానిది?
1. చట్టంగా ఏర్పడేముందు వినియోగాధికార బిల్లును పార్లమెంట్‌లో రెండు సభలు ఆమోదించాలి
2. వినియోగాధికార చట్టం ఏర్పరిచిన వినియోగం ద్వారా తప్ప భారత సంచిత నిధి నుంచి సొమ్ముని ఉపసంహరించరాదు
3. కొత్త పన్నులు ప్రతిపాదించడానికి ఆర్థిక బిల్లులు అవసరం. ప్రస్తుతం అమల్లో ఉన్న పన్నుల రేట్లను మార్చడానికి ఏ విధమైన ఇతర బిల్లు చట్టం అవసరం లేదు
4. రాష్ట్రపతి సిఫారసు లేకుండా ద్రవ్య బిల్లుని ప్రవేశపెట్టరాదు

437. మొదటి లోక్‌సభ స్పీకర్ ఎవరు?
1. హుకమ్ సింగ్
2. జి.వి. మౌలాంకర్
3. కె.ఎం. మున్షి
4. యు.ఎస్. ధేబార్

438. ప్రతిపాదన(ఎ): భారత సమాఖ్యలో మంత్రి మండలి లోక్‌సభకు, రాజ్యసభకు సమష్టి బాధ్యత వహిస్తాయి
హేతువు (ఆర్): లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు సమాఖ్య ప్రభుత్వంలో మంత్రులుగా నియమించడానికి అర్హులు
1. ఎ, ఆర్ విడివిడిగా సరైనవి, ఆర్, ఎ కి సరైన వివరణ
2. ఎ, ఆర్ విడివిడిగా సరైవి, కాని ఆర్, ఎ కి సరైన వివరణ కాదు
3. ఎ సరైనది, ఆర్ తప్పు
4. ఎ తప్పు, ఆర్ సరైనది

439. కింది వివరణలు పరిశీలించండి.
ఎ. ప్రభుత్వ ఖాతాల కమిటీ చైర్మన్‌ను లోక్‌సభ స్పీకర్ నియమిస్తారు
బి. ప్రభుత్వ ఖాతాల కమిటీలో లోక్‌సభ సభ్యులు, రాజ్యసభ సభ్యులు, పారిశ్రామిక వ్యాపార రంగానికి చెందిన సభ్యులు ఉంటారు
పై వివరణల్లో సరైనది?
1. ఎ 2. బి
3. ఎ, బి 4. ఎ, బి కాదు

440. లోక్‌సభలోని మొత్తం సభ్యుల్లో, రాష్ట్ర విధాన సభలోని మొత్తం సభ్యుల్లో 15 శాతం మించకుండా ఏ రాజ్యాంగ సవరణ నిర్దేశిస్తుంది?
1. 19వ 2. 93వ
3. 95వ 4. 97వ

441. కింది వాటిలో అతిపెద్ద (భౌగోళికంగా) లోక్‌సభ నియోజకవర్గం?
1. కాంగ్రా 2. లఢఖ్
3. కచ్ 4. భిల్వారా

442. కేంద్ర ప్రభుత్వాన్ని దృష్టిలో ఉంచుకొని కింది వివరణలు పరిశీలించండి.
ఎ. భారత రాజ్యాంగం ప్రకారం కేబినెట్ మంత్రులందరు లోక్‌సభలో తప్పనిసరిగా సభ్యులై ఉండాలి
బి. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదేశాల కింద కేంద్ర కేబినెట్ సెక్రటేరియట్ వ్యవహరించాలి
పై వాటిలో సరైనది(వి)?
1. ఎ 2. బి
3. ఎ, బి 4. ఎ, బి కాదు

443. కింది వివరణలు పరిశీలించండి.
ఎ. కేబినెట్ సెక్రటరీ సలహా ప్రకారం మంత్రిత్వ శాఖలను/ప్రభుత్వ శాఖలను ప్రధానమంత్రి ఏర్పరుస్తారు
బి. ప్రధానమంత్రి సలహా ప్రకారం ఒక మంత్రికి మంత్రిత్వశాఖను రాష్ట్రపతి కేటాయిస్తారు
పై వాటిలో సరైనది(వి)?
1. ఎ 2. బి
3. ఎ, బి 4. ఎ, బి కాదు

444. కేంద్ర బడ్జెట్‌ను తయారు చేసి పార్లమెంట్‌కు సమర్పించడంలో బాధ్యత వహించేది?
1. రెవెన్యూ శాఖ
2. ఆర్థిక వ్యవహారాల శాఖ
3. విత్త సేవల శాఖ
4. వ్యయ సంబంధిత శాఖ

సమాధానాలు

420. 2	421. 4	422. 1
423. 1	424. 3	425. 4
426. 2	427. 3	428. 3
429. 3	430. 3	431. 4
432. 4	433. 4	434. 4
435. 1	436. 3	437. 2
438. 4	439. 1	440. 1
441. 2	442. 4	443. 2
444. 2		

విన్నర్స్ పబ్లికేషన్స్ సౌజన్యంతో..